



# చరితార్థత

పురాణపండ రంగనాథ్

"నిరుద్యోగ సమస్యమీద నేను వ్రాసిన వ్యాసంపై యెందరు పొగుడుతూ వ్రాశారో చూశావా?"— తమలపాకులు చిలకలగాచుట్టి అందిస్తున్న భార్యచేతికి వారపత్రిక అందించి వింతగర్వంతో చూశాడు నరసరాజు. పేజీలు తిరగ వేయకుండానే పత్రిక ప్రక్కన పారేసింది భార్య.

"ఈ రాతలు మన కడుపు నింపుతాయా? ఈ పొగడ్తలు మన సమస్యలను పరిష్కరిస్తాయా?". అంది.

"పార్వతీ! 'నెపోలియన్' యేమన్నాడో తెల్సా. "నాకు మూడువేల తుపాకులకన్నా మూడు కలాలంటె భయం" అన్నాడు. అంతకన్నా రచయితకు కావల్సిం దేమిటోయ్"

"సరేకాని, పెద్దాడి విషయం యేమి ఆలోచించావూ అని" —?

ఇంక మన ప్రయత్నాలేం లాభం లేదు పార్వతీ! ఎప్పటి కప్పుడు వందలు పోస్తున్నాం. అయినవాళ్ళ కడుపులూ, కానివాళ్ళ కాళ్ళూ పడుతూనే ఉన్నాను. కాని యే పనీ యెవ్వరివల్లా జరగడం లేదు. ఈ సారి మాత్రం వస్తుందనే ఆశ పెట్టుకొని అక్కడకూ యిక్కడకూ తిరగడం నావల్ల కాదు —.

"ఏ పుట్టలో యే పాముంటుందో".......

"ఏ పాము మనల్ని కనికరిస్తుందో తెలియదు కనుక ప్రతీ పుట్టలోను పాలుపోసి నాగేంద్రుణ్ణి (ఆఫీసర్స్‌ని) ప్రసన్నం చేసుకోవాలంటూవు"— ఆఖరి చిలక నములుతూ ఆలోచించ సాగాడు నరసరాజు.

"అంత ఆలోచన అనవసరం, వాడూ దద్దమ్మ కాదు - బి. కామ్ సెకండు క్లాసులో పాసైనాడు. ఈ సారి గట్టిగా ప్రయత్నం చేయండి". — పార్వతి నరసరాజు కాళ్ళు ఒత్తుతూ అంది.

వీధిలో అరుగుమీద చిన్నాడు చదువుతున్నాడు. మధ్యమధ్య తమ్ముడి చదువులో తప్పులు సవరిస్తూ వివరిస్తున్నాడు బి. కామ్. సెకండు క్లాసులో పాసయి. నాలుగేళ్ళ నిరుద్యోగిగా అనుభవం గడించిన పెద్దవాడు. వీధిగదిలో పదహారు యేళ్ళ పెద్దపిల్ల ఏదో పుస్తకం చదువుతోంది. ఇంకా పెళ్ళి కాలేదు. ఆర్థికవనరులు సరిగాలేక పై చదువుకు పంపలేకపోయారు నరసరాజు అనే హైస్కూలు టీచరు. పెళ్ళిచేయాల్సిన బాధ్యత ఉన్న తండ్రి నరసరాజు.

"బి. ఏ యో; బి. యస్‌సియో చదవమన్నాను. నాలుగురకాల ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకునే ఆస్కారమైనావుంది ఆ సబ్జక్టులకు.. ఏమీ దొరక్కపోతే బి. ఇ. డి. కైనా వెళ్ళి టీచర్‌గా రావచ్చు నంటే వినక తల్లీ కొడుకూ పట్టుపట్టారు. ఇప్పటికే బి. కామ్‌లు యెక్కువైపోయారు. అందులో ఉత్తరాయణం (రికమండేషన్ కాగితాలు = కనీసం మంత్రిగారి నిశాని వున్న పత్రం) దక్షిణాయణం (లంచం మంచాలు + కుంచాలు) ఉంటేగాని పనులు జరగని కాలమాయె. -" నరసరాజు ఇంకా మాటలు పొడిగించాలనుకున్నాడు. కాని మధ్యలో పార్వతి అందుకుంది.

"[illegible]

స్నేహితుడు జగన్నాధం యీ బ్యాంకులోనే పెద్ద హోదాలో ఉన్నాడు గదా. రేపు వెళ్ళి ఆయనతో మాట్లాడి పనిచేసుకురండి —"

పార్వతి ఉపాయం సులభంగానే చెప్పింది..కాని నరసరాజు ఆ బాటవెంట వెళ్ళడాన్కి సులభంగా అంగీకరించ లేదు.

"చదువుకొన్నప్పటి స్నేహం. ఉద్యోగాలలో ప్రవేశించాక మధ్య మధ్య కలుస్తూనే ఉన్నాం... అయినా ఎవరి జీవిత పరిధులు వారివే —"

"మీరిలా మొహమాట పడ్డంవల్లే సగం పని కావడం లేదు. జగన్నాధంగారి భార్య మిమ్మల్ని యెంతో అభిమానంగా చూస్తుందామె. ఆవిడతో ఒక్క ముక్క అన్నా పని అయినట్టే—"

"అభిమానాన్ని యిలా అవసరాలకు వాడుకోవడ మెలాగా అని ?—"

"అవసరాలకు అక్కరకు రానివి అభిమానాలు కావు - అడంబరా లవుతాయి - యిన్ని ఆలోచనలు పెట్టుకొంటే పనవదు —"

ఆ కుటుంబంలో యే విషయానికైనా అట్టో ముక్కో తేల్చి చెప్పగల నేర్పు పార్వతి కున్నట్లు యెవ్వరికీ లేదు.

"వెన్నెలవంటి స్వచ్ఛమైన మా స్నేహాన్ని యిలాంటి పనులతో కలుషితం చేయమంటావా ?" నరసరాజు చాలా బాధపడ్తూ అన్నాడు.

"ఈ మాటలన్నీ మీ కథల్లో వ్రాస్కోండి. ఇది జీవితం ... అందులో మధ్య తరగతి సంసార సమస్య. ఇక్కడ మీరు బాధ్యతగల తండ్రిగా యీ కుటుంబ సభ్యుల జీవితాలు నడిపే సారధిగా ఆలోచించాలి. ఊహలు నడిపే రచయితగా కాదు" పార్వతి నిక్కచ్చిగా చెప్పింది.

అదీ నిజమే. కథలు, వ్యాసాలు నరసరాజు ఆశయాలకు ప్రతిరూపాలు. కాని యిది జీవిత సమస్య. నిత్యజీవితం సమస్యల సాగరంలో ఉన్న ప్పుడు ఆశయాల మాటలెవరికి పడ్తాయి అనుకోని సంఘటనలు యెదురయే కృతి జీవితం, అనుకొన్న సన్నివేశాలతో నడిచే జీవితం రచన. ఈ రెండిం టికీ యెంత తేడాయో అంత పోలికా ఉంది.

తెల్లవారితే తను జగన్నాధం ఉంటున్న పట్నం వెళ్ళాలి. తన పెద్ద కొడుకు ఉద్యోగం ఖాయ పరచాలి.

'స్టేట్ బ్యాంకు' లో, ఉద్యోగంవస్తే వరుడి 'డిమాండ్' వేరు, అయినా యీ 'బ్యాంకై'నా పర్వాలేదు, మగాడంటూ ఒకడుండి, వాడొక ఉద్యోగం చేస్తుంటే పెళ్ళిళ్ళ బజారులో డిమాండు ఉంటుంది. 'ప్రయివేటు బ్యాంకు'లో ఉద్యోగం వేయించి, తదుపరి వాణ్ణి 'మార్కెట్'లో పెడ్తే మంచి ధర వస్తుంది. ఆ ధర పెట్టి పెద్దపిల్లకు మొగుణ్ణి కొనవచ్చు. అక్కడికి రెండు జీవితాల సమస్యలు తీరతాయి. ఇవి నరసరాజు ఆశయాలంటే ఆశయాలకు విరుగుళ్ళు

* * *

"ఉషా ! చూడు యెవరు వచ్చారో ! ఉత్తరం ముక్కయినా వ్రాయకుండా ఊడిపడ్డాడు మీ అన్నయ్య" — జగన్నాధం ఆనందంతో కేక వేశాడు, నరసరాజు ఆ యింటి సౌభాగ్యపు కెత్తులు కొలుస్తున్నాడు. ఇంతలో లోపలనుండి ఉష వచ్చింది. నలుగురు పిల్లల తల్లైనా యింకా పడుచు పిల్లలా పిటపిటలాడుతోంది.

ఏం చెల్లెమ్మా ! కులాసానా ? అన్నాడు నరస రాజు ఆప్యాయంగా,

ఆ చాలాకాలమైంది అన్నయ్యా నీవు వచ్చి - బొత్తిగా యిలా పున్నమి చంద్రుడివైపోతేమెలా".

"ఎప్పటికప్పుడు రావాలనే అనుకొంటున్నాను. కాని కుదరడం లేదు. 'సెకండ్ సాటర్‌డే' కలిసి వచ్చింది కదాని బయలు దేరాను". నరసరాజు సహజ ధోరణిలో అన్నాడు.

"తాతబ్బాయ్ ! అన్నయ్య సంచి లోపల పెట్టు." ఉష అధికార పూర్వకంగా అరిచింది, వరదు తాత బ్బాయి వచ్చి నరసరాజు చేతిలోని గుడ్డ సంచీ తీసుకు వెళ్ళాడు. ఆ యింటిలో యీ సంచి విలువ ఎంత ?

ఎవరూ చెప్పకుండానే వంటవాడు కాఫీ అందించాడు. ముగ్గురూ కాఫీలు తాగారు. నరసరాజుకు ఆ యింట్లో తనకు జరుగుతున్న గౌరవానికి ఒళ్ళు పులకరించింది. వాళ్ళు తన యింటికి వస్తే తనలా గౌరవించగలడా ? అసలు వాళ్ళు వస్తారా?

మధ్యాహ్నం భోజనాల దగ్గర ఎన్ని రకాల వంటలు... అబ్బబ్బ... నరసరాజు బలవంతంగా తింటున్నాడన్నమాటేకాని దృష్టంతా యింటి మీదే.

## పోత దుస్తులు జిందాబాద్

మనకి కుట్టుమిషనులు ఎల్లప్పుడూ అవసరమేనా ? మన దుస్తులకు కుట్లు వుండవలసిందేనా ?

కుట్టుమిషనుకేసి చూడండి. అది పనిచేసేటప్పుడు సూది పైకి క్రిందికీ ఆడుతూ వుంటుంది.

కొంతమంది శాస్త్రజ్ఞులు కుట్టుమిషనులో సూదికిబదులు అంతకంటె ఎక్కువ బాగాపనిచేసే మరేసాధనాన్ని అయినా ఉపయోగించాలని ఆలోచించారు. ఉదాహరణకి అల్ట్రాశబ్దం సహాయంతో పనిచేసే సాధనాన్ని ఉపయోగించవచ్చునని వారి ఆలోచన. అయినా ఇదికూడ అసలు సమస్యని పూర్తిగా పరిష్కరించదు. కుట్లు అనేవి వుండనేవుంటాయి. పోతే కుట్టకుండా గట్టిజిగురుతో అతికించి దుస్తులను తయారుచేసే పద్ధతి ఒకటుంది. కాని అదికూడా సమస్యకుసగం పరిష్కారం మాత్రమే అవుతుంది.

మరైతే కుట్లూ అతుకులూ లేకుండా దుస్తులను తయారుచేయడం ఎలాగ ?

ఈ సమస్యను పరిష్కరించడానికి సోవియట్ టెక్స్‌టైల్ అండ్ లైట్ ఇండస్ట్రి ఇంజనీరింగు పరిశోధకసంస్థలోని శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తున్నారు. వారు తయారుచేసిన నమూనాలనుచూస్తే వాటికి మంచి భవిష్యత్తు వున్నట్టు తోస్తుంది.

వారు అనుసరించే ఒక పద్ధతి ఏమిటంటే దుస్తులను కావలసిన ఫాషను లోనూ సైజులలోనూ పోతపోసి తయారుచేయడం. అందుకు లోహంతో అచ్చులను తయారుచేస్తారు. వాటిలోకి నూలుపీచు. పోలిమర్ పౌడరు కలిపిన మిశ్రమాన్ని జొనిపి మూతపెట్టి వేడిచేస్తారు. కొన్ని నిమిషాల తరువాతతీస్తే దుస్తులు తయారై వుంటాయి. ఈ పద్ధతిలో చొక్కాలు, పాంట్లు, కోట్లు, గౌనులు వగైరా అన్నిరకాల దుస్తులను పోతపోసుకోవచ్చు. పోలిమర్‌పౌడరుకు బదులు ద్రావణం కూడా వాడవచ్చు.

ఇలాంటి కుట్టు అతుకులులేని పోతదుస్తులు ముఖ్యంగా అణు పరిశ్రమలలో పనిచేసేవారికి చాలా అవసరం. ఎందుచేతనంటే ఆ పరిశ్రమలలో రేడియో ధార్మికమలినం బట్టలకు అంటుతుంది. కుట్లు అతుకులు వుంటే వాటిలో దూరిన రేడియో ధార్మిక మలినాన్ని తొలగించడం చాలా కష్టమై పోతుంది.

అందుచేత దుస్తులలో కుట్లు, అతుకులు డౌన్ ! డౌన్ ! పోతదుస్తులు జిందాబాద్ ! అనవలసి వస్తుంది త్వరలోనే !

\- వ్లాదిస్లావ్ తిఖోరోవ్

భోజనాలయినాక జగన్నాథం ఆఫీస్ పనుందని వెళ్ళిపోయాడు. నరసరాజు విశ్రాంతికి గదిలోకి చేరాడు.

మూడున్నరకు లేచాడు.

తన వెనకాలే టర్కీటవల్, పళ్ళు తీసుకొని నౌకరు వచ్చాడు. నరసరాజు ముఖం కడుక్కొ వచ్చాడు. అప్పటికే టిఫిను ప్లేటుతో ఉష హాలులో సోఫాలో కూర్చునుంది.

"రా! అన్నయ్యా! ఇదిగో! నీకు తీపి యిష్టమని చేశాను—" అని టిఫిన్‌గా పట్టుకు వచ్చిన నాలుగు రకాల స్వీట్స్ చూపించింది. నరసరాజు యేవో లోకాల్లో తేలిపోతూ తిన్నాడు.

"ఎవరమ్మా ఆయన?" ఆధునికంగా అలంకరించుకొని 'హైహీల్స్ చెప్పల్స్'మీద వయ్యారంగా నడచివస్తూన్న పదహారేళ్ళ అమ్మాయి అడిగింది కాఫీ చప్పరిస్తున్న నరసరాజు గురించి.

"లెక్కల మామయ్య!"—ఉష జవాబిచ్చింది. తనను యీ పిల్లలు లెక్కల మామయ్య అంటారని అర్థంచేసుకున్నాడు నరసరాజు.

"నమస్కారం!"—ఆ యువతి నమస్కారం చేసింది.

"పెద్దపిల్ల అన్నయ్యా! పి. యు. సి. అయింది యమ్. బి. కి వెళ్తుంది"—ఉష అంది.

"బాగుందమ్మా"—నరసరాజు నవ్వాడు.

ఆ అమ్మాయి వచ్చినట్లేనడుస్తూ వెళ్ళిపోయింది. తన పెద్దపిల్ల అలానే ఉండాల్సింది. పైకి చదవాల్సింది. కాని తాను సాదా టీచర్.

"మమ్మీ! నేను 'మాచ్'కి వెళ్తున్నాను."— అంటూ ఒక యువకుడు ఖరీదైన తెల్ల బట్టలలో మిలమిల మెరిసిపోతూ వచ్చాడు.

"వెళ్ళిరా!"— ఉష అంది. అతడు వెళ్ళిపోయాడు.

"వాడు పెద్దవాడు బి. ఇ. అయింది ఇంకా ఉద్యోగం...ఆ పైన పెళ్ళి.." ఉష నిశ్చేష్టంగా చూస్తున్న నరసరాజుతో అంది.

అలాంటి కుర్రాడు అల్లుడైతే... తనది దురాశ. వాళ్ళ జీవిత పరిధులువేరు. తన బ్రతుకుతీరు వేరు. ఎంత చెట్టుకు అంతగాలి. ఏ కుటుంబానికుండే ఖర్చులాకుటుంబానికుంటాయి. కలిగినవారు డబ్బు నీళ్ళ వేసేస్తున్నారనుకోవడం పొరపాటే నేమో.

"ఏమి అన్నయ్యా! ఆలోచిస్తున్నావు?"—

"ఏమి లేదమ్మా! నీపూ, జగన్నాథం అదృష్టవంతులమ్మా! అదృష్టవంతుల్ని చూసి ఆనందించగలడంకూడా ఒక గొప్ప అదృష్టం—అలా సముద్రం కేసి పోయొస్తాను" నరసరాజు లేచి బట్టలు వేసుకొని వెళ్ళిపోయాడు.

నరసరాజు వచ్చిన పని గురించి ప్రసక్తి రాలేదు. రావడానికి జగన్నాథం, నరసరాజులు ఆప్తమిత్రులు. ఆ మిత్రత్వంలో యేవేవో కబుర్లు దొర్లాయి. ఆహార ధాన్యాల కొరతనుండి అపోలో 11 అవతరణ వరకు నరసరాజు గంభీరంగా మాట్లాడుతూనే ఉన్నాడు. వినా వచ్చిన పని గురించి చెప్పలేదు. చెప్పే తెగింపు లేదు.

జగన్నాథం బ్యాంకు ఉద్యోగాల కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలించడంలో యెక్కువ కాలం ఆఫీసులోనే గడుపుతున్నాడు. శనివారం వచ్చినట్లే వచ్చి. వెళ్ళిపోతూ ఆదివారాన్ని లాక్కు వచ్చి మరీ పోయింది. ఆదివారం నే నుండలేనంటూ సాయంత్రందాకా వచ్చేసింది. ఆ సాయంత్రం అందరూ సినిమాకు వెళ్ళారు. సినిమానుండీ తిరిగి వస్తూ హోటల్లో చొరబడ్డారు. మొత్తంబిల్లు ఇరవై రూపాయలు దాటింది - అదీ క్లుప్తంగా, ఫాషన్‌గా పొట్టనింపుకుంటే.

ఇరవై రూపాయలతో మరో పదిమందైనా హాయిగా భోజనం చేయవచ్చు యింటిలో అయితే. ఈ ఆలోచన నరసరాజు సొంతం. మిగిలినవాళ్ళు అది పట్టించుకొనే స్థితిలో లేరు. ఆలోచించే 'మూడ్' వాళ్ళకు రాదు.

ఇంటికి వచ్చేటప్పటికి పోర్టికోలో కారు ఆగి ఉంది. నరసరాజు తన గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకోసాగాడు. కారులో వచ్చిన వాళ్ళు రెండు బుట్టలతో రకరకాల పళ్ళు తెచ్చి హాలులో పెట్టారు.




జగన్నాథం సిగరెట్ వెలిగించుకొని సోఫాలో కూర్చున్నాడు. వచ్చిన వాళ్ళిద్దరూ జగన్నాథానికి నమస్కరించారు. జగన్నాథం కూర్చోండని చేయి ఊపాడు, వారిద్దరూ కూర్చున్నారు. నిశ్శబ్దం అవతరించింది. నరసరాజు తనగదిలో కూర్చొని హాలులోకి చూస్తున్నాడు.

"సార్! యీ పని మీవల్ల అవుతుందని యమ్. ఎల్. ఏ. గారు పంపారు" వచ్చినవారిలో ఒకాయన అన్నాడు.

("ఉత్తరాయణం బాపతు" — అనుకున్నాడు నరసరాజు)

ఏం పని?— జగన్నాథం ప్రశ్న.

"మీ బ్యాంకులో కాషియర్‌పోస్ట్ ఖాళీగా ఉందట 'పోస్టు' ఉన్నమాట నిజమే గాని అభ్యర్థిని యెంచుకోవడం అయింది.

'అది తెలిసే మీ దగ్గరకు వచ్చాం. ఇదిగో యమ్. యల్. ఎ. గారిచ్చిన ఉత్తరం' - అని మొదటి ఆయన ఒక కవరు అందించాడు జగన్నాథానికి.

చింపిన కవరులో ఉత్తరం, ఒక చెక్కు బయటపడ్డాయి. మౌనంగా చదువుకొని ఆ రెండింటినీ కవరులో పెడుతున్న స్నేహితుని ముఖకవళికలు నరసరాజు కర్థంకాలేదు. ఇక పనయినట్టే అనుకొన్న ఆగంతుకులకు జగన్నాథం ప్రవర్తన ఆశ్చర్యాన్ని, అనుమానాన్ని రేకెత్తించింది.

"అబ్బాయికి ఆస్తి ఉందా?" - జగన్నాథం నిర్లిప్తంగా ప్రశ్నించాడు.

'పాతికెకరా లుంది'.

'మీకు ఎలాంటి సంశయం అక్కర్లేదు' ఇంకా కావాలంటే రెండు రోజులు గడువు యివ్వండి.... డబ్బు వచ్చేస్తుంది. పోస్టు మాత్రం' ... రెండవ ఆసామీ నసుగుతున్నాడు. నరసరాజు స్నేహితుడి ముఖంలోకి చూశాడు.

అది తను యిచ్చిన చనువు. ఇంత వరకుఉద్యోగాల విషయంలో తను అవలంబించిన పద్ధతే... అందుకే వాళ్ళలా అడుగుతున్నారు.. హ!

'డిపాజిట్' ఎంతైనా కట్టగలం." - ఎంతకూ జగన్నాథం మాట్లాడకపోయేసరికి మొదటి ఆసామి అందుకుని అన్నాడు.

"అది—సరే... ఈ కుర్రాడికి అన్నదమ్ములు యెవరైనా వున్నారా?"- జగన్నాథం ప్రశ్నించాడు.

నిరుద్యోగ సమస్యమీద తాను వ్రాసిన వ్యాసంలోని భాగాలు జగన్నాథం కంఠతా పట్టాడా?- అనుకొంటున్నాడు నరసరాజు. అతని కళ్ళల్లో ఆశ్చర్యం- ఆనందం.

"కుర్రాడి ఉద్యోగానికి యివన్నీ అర్హతలా?"- రెండవ ఆసామి కొంచెం విసుగుదలతో అడిగడు.

"పైవన్నీ అర్హతలు కావుగాని, ఉద్యోగ నియామకాన్కి యివేనా అర్హతలు"-అని చేతిలోనికవరు ఎదర స్టూల్‌మీద పడేశాడు జగన్నాథం విసుగ్గా.

"ఏవో కొత్తరూల్స్ పెడ్తున్నట్లున్నారే"-మొదటి ఆసామి మాటల్లో - హాస్యం, వ్యంగ్యం గోచరించాయి.

'ఉద్యోగ నియామకంలో అభ్యర్థి యొక్క ఆర్థిక ప్రాతిపదిక, కుటుంబ సభ్యుల సంఖ్యమీద యెక్కువ శ్రద్ధ తీసుకోవడం మంచిదని' -జగన్నాథం అన్నాడు.

జగన్నాథం మాటలు అర్థంకాలేదు ఆ ఆసామీలకు. అర్థంకాలేదని జగన్నాథానికి తెలియడం వాళ్ళకిష్టంలేదు. అదీగాక కార్యార్థులై వచ్చిన వాళ్ళు యెదుటి మనిషి అన్నదానికి తలూపడం మంచిదనే సాంప్రదాయంలో వాళ్ళు వాళ్ళిద్దరూ.

"చాలా బాగుందండి! వీళ్ళ అబ్బాయి ఒక్కడే అన్నాడు రెండవ ఆసామీ ... ఒక్కడే కనక కుటుంబ భారం మోయాల్సినవాడు వీడేకనక వేస్తాడనే భావం అతనిది పాపం.

"అయితే యీ ఉద్యోగం నేను చేయవలసి...

సారీ!' అంతక్రితం 'స్టూల్'మీద పడేసిన కవరు వాళ్ళ కిచ్చేస్తూ జగన్నాధం గంభీరంగా చూశాడు.

'ఎంచేత? డబ్బు చాలదా?' రికమెండేషన్ తక్కువైందా? కావాలంటే ఇంకో పదివేలిస్తాం.. మంత్రిగారి దగ్గరనుండి ఉత్తరం పట్టుకొస్తాం"— రెండవ ఆసామీ గబగబ అంటున్నాడు తొట్రుపడి.

రెండూకూడా కాదు"—

'మరెందుకని?' -

"నా మనస్సు కిష్టం లేదు'—

"ఇక్కడ మీ యిష్టా నిష్టాలతోటి పనిలేదు" మొదటి ఆసామి గట్టిగా అన్నాడు.

"ఇది నా ఒక్కడి యిష్టం కోసం కాదు ... సంఘం మంచికోసం'- జగన్నాధం అనునయంగా అంటున్నాడు.

"మా వాడికి ఉద్యోగం వేయకపోతే ఒరిగి పోయే మంచేమిటయ్యా సంఘంలో"- రెండవ ఆసామీ కురకురలాడుతున్నాడు.

"మీ కుర్రాడికి పాతికెకరాలపొలం వుంది. పైగా వెనకా ముందూ యెవ్వరూ లేరని మీ రే అంటున్నాడు-" ఆదీకాక మీ కుర్రోడికి ఉద్యోగం యిప్పించడాన్కి రాజకీయ నాయకులున్నారు"— జగన్నాధం యింకా యేదో అనబోయాడు.

"అవన్నీ వున్నాయి కనకనే యింతదాకా వచ్చాం ఆ' - మొదటి ఆసామీ ధీమాగా చూశాడు

"అవన్నిలేని వాళ్ళ మాట"—?

"మా కనవసరం... బోలెడు డబ్బు పోసి పిల్లాణ్ణి చదివించింది యెవరినో ఉద్ధరించడాని క్కాదు."

"అలాంటి ఆవేశంతో, ఆశతో మీరు మాట్లాడకూడదు. ఇప్పుడు మీ కుర్రాడికి ఉద్యోగం వర్దాకూ, కాలక్షేపానికి కాని నిజంగా అవసరం ఉండికాదు...నిజంగా ఉద్యోగమే జీవనాధారమైన మధ్య తరగతి వాళ్ళ గురించి ఆలోచించారా?"-- జగన్నాధం శాంతంగానే అడుగుతున్నాడు. ఇంత వరకు సంభాషణ వింటున్న నరసరాజు యింక గదిలో కూర్చోలేకపోయాడు - లేచివచ్చాడు.

అలా ఆలోచించే అవకాశం వాళ్ళకు లేదు. చదువుకోవడానికి ఫలితం ఉద్యోగమనే పెద్దలు భావిస్తున్నారు. పిల్లలూ అదే అవగాహనలోకి వస్తున్నారు. కలిగినవాళ్ళూ, స్థితిమంతులూ అందరూ ఉద్యోగాల కెగబడుతున్నారు. ఇంక అవకాశా లెలావస్తాయి.కలిగిన వాళ్ళ సర్దాకోసం ఉద్యోగాలకు రావడం మానేస్తే. మధ్య తరగతి వాళ్ళ జీవితాలు బలి అవవు' హాల్‌లోకి వస్తూనే నరసరాజు గంభీరంగా అన్నాడు, అందరూ అతని వైపు చూశారు.

"అవునండీ! మధ్య తరగతి వాళ్ళకోసం మీవంటి సంపన్నులు కొంత త్యాగం చేయాలి" - నరసరాజు ముఖంలో అంతకు ముందున్న గంభీరత్వం ప్రార్థనగా మారింది.

"ఇన్ని గొడవలు మా కనవసరం. ఈ పోస్టు వేస్తారా? మమ్మల్ని వేరే విధంగా ప్రయత్నం చేసుకోమంటారా?"- మొదటి ఆసామి లేచి నిలబడ్డాడు. రెండవ ఆసామికూడా అలాగే చేశాడు నాగుండవని.

'ఈ పోస్టు నేను వేయను. మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి'- జగన్నాధం నిష్కర్షగా చెప్పడంతో ఆ యిద్దరూ రుసరుసలాడ్తూ వెళ్ళిపోయారు. నరసరాజు ఆశ్చర్యంగా చూశాడు.

'ఒరేయ్! ఇంతకాలం ఏవేవో ఆశలు పెంచుకొని ఉద్యోగనియామకంలో రకరకాలగాతిన్నాను కాని నేను మారానురా!' స్నేహితుడి భుజంమీద చేయివేసి తృప్తిగా ఆనందంగా, వూగిపోయాడు జగన్నాధం.

'కాళ్ళ దగ్గరకువచ్చిన సిరిని తన్నావురా!"- నరసరాజు అన్నాడు.

"స్నేహితుడవని నీవలా అంటున్నావు...ఇంత వరకు సంపాదించింది చాలు. ఇక మధ్య తరగతి వాళ్ళ జీవితాలలో వెలుగు నింపడమే నా లక్ష్యంరా, ఇదంతా నీ చలవ"- అంటూ 'డ్రాయర్' సొరుగులో నుండి 'పేపర్ కటింగ్ తీసి నరసరాజు చేతిలో పెట్టాడు. అది నరసరాజు 'నిరుద్యోగ సమస్య మీద వ్రాసిన వ్యాసం' అందులో యింతకు ముందు జగన్నాధం వచ్చిన వాళ్ళను అడిగిన ప్రశ్నలన్నీ 'అండర్ లైన్' చేసి ఉన్నాయి నరసరాజు తృప్తిగా నిట్టూర్చాడు.

"భాయ్! ఆఫీసుకు ఒకరు వంతున పిలా మాటితే చాలురా! పడుకో నడు"- అని మిత్రుని భుజం దరిచి. నరసరాజు తన గదిలోకి వెళ్ళిపోయాడు.

మంచం మీద పడుకున్నాడన్న మాటేకాని నరసరాజుకు నిద్రపట్టడంలేదు... ఆలోచనలు... ఉప్పెనలా ఊహలు...

ఒకవంక తన రచన సార్థకమైందనే తృప్తి. నరసరాజు కొడుకువంటి వేలాది మధ్య తరగతి యువకుల గుండెలలో ఆశాజ్యోతులు వెలుగుతాయనే ఆనందం.

మరొకప్రక్క తన కొడుకుకు ఉద్యోగం వేయమని అడగడ మెలా? స్నేహితుడు - అందులో తన రచనతో ఉద్దీప్తమైనవాడు.

ఆలోచనల బరువుతో నిద్ర పడ్తొందనే ధ్యాస కల్గుతుందనగానే ఉమ వచ్చి 'అన్నయ్యా! లే! 'బస్'కి టయిమవుతోంది"—అని పిలిచింది. నరసరాజు లేచాడు. మండుతున్న కళ్ళమీద నీళ్లు పడేసరికి మరీ మండాయి. ఇక వెళ్ళిపోవాలి ... వెళ్ళిపోతూ నా కొడుక్కు ఉద్యోగం వేయరా! అని జగన్నాధాన్ని అడగాలనే ఊహ కల్గినప్పుడు చిపుక్కు మన్న మనస్సులా.

జగన్నాధం, ఉమలతో కలిసి కాఫీ టిఫిన్లు తిన్నాడు నరసరాజు. అప్పుడుకూడా అడగలేకపోయాడు. 'బస్‌స్టాండ్'దాకా నరసరాజును కారులో తీసుకు వెళ్ళాడు జగన్నాధం. 'బస్'కింకా 'టయి'ముంది. ఇద్దరూ కారులోనే కూర్చున్నారు.

'ఇంతకీ వచ్చిన పనేమిటో చెప్పలేదేరా?'— జగన్నాధం అడిగాడు.

నిన్ను-చెల్లెమ్మను చూడడమేరా పని-అంతకన్న నాకు పనేమిటి?"—నరసరాజు ననిగాడు - కాదతడుముకోకుండా అబద్ధమాడాడు. అబద్ధమాడుతున్నాననే బాధకన్నా, అసలు విషయం తెలియకూడదనే తపన ఎక్కువ నరసరాజుకు.

'మొహమాటంతోబాటు 'పాలిష్' చేసిన అబద్ధాలు ఆడడంకూడా నేర్చుకొన్నావన్న మాట. పోన్లేరా! నీవు చెప్పకపోయినా నేను చేశాన్లే". అంటూ జగన్నాధం అంతవరకు జేబులో వున్న 'ఆర్డర్' కాగితం తీసి నరసరాజు చేతిలో పెట్టాడు. నరసరాజు కర్థమైంది. ఏమనాలో తెలియక చూస్తుండిపోయాడు.

"ఉద్యోగాల నియామకంలో యికనయినా అభ్యర్థి ఆర్థిక ప్రాతిపదికకు ప్రాధాన్యమీయడం సముచితం. చదువుకున్న సంపన్నీకులు నిరక్షరాస్యతా నిర్మూలనానికి, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకూ తమ సంస్కారాన్ని, కాలాన్ని వెచ్చించడం ద్వారా సమాజ ప్రగతికి దోహదకారులు కావాలి. సమిష్టిగా సాగవలసిన యీ మహోద్యమానికి యెవరికి వారు సూత్రధారులయ్యే ముహూర్త మెప్పుడో?" జగన్నాధం నరసరాజు వ్రాసిన వ్యాసంలోని భరతవాక్యం కంఠస్థం చేసినట్లు గంభీరంగా అంటున్నాడు. నరసరాజు కనులు ఆనందంగా మెరుస్తున్నాయి.

'ఆ మహోదయాని కిదే నాంది. నీవే సూత్రధారివిరా' — నరసరాజు, జగన్నాధంలు ఒకేసారి అన్నారు, నరసరాజు చేతిలో ఆర్డర్ కాగితం రెపరెప లాడుతోంది.

★

## స్వీకారం

దంతభవనం

మహామేధావి

నిప్పులాటి మనిషి

పై మూడునవలలు ఒక్కొక్కటి రు 5 లు

శ్రీ రావి శ్రీమన్నారాయణ రచనలు.

ప్రతులకు:
ప్రతాప్ పబ్లికేషన్స్, మాచవరం, విజయవాడ-(

Edited, Printed and Published by Maddukuri Chandrasekhara Rao, at Swatantra Art Printers, Vijayawada-